# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 460 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.09.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## రేవంత్‌రెడ్డిపై పరువునష్టం దావా కేసును కొట్టివేసిన సుప్రీం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజ్యాంగాన్ని మారుస్తున్నారంటూ రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గతంలో ఇదే విషయమై ఆ పార్టీ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది.

## అమరావతి : యూరియా సరఫరా, ఉల్లి కొనుగోళ్లపై, ఆర్టీజీఎస్, తురకపాలెంలో ఆరోగ్య పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**



యూరియా సమస్య లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశం.. 80,503 మె.ట. యూరియా అందుబాటులో ఉందన్న అధికారులు. పదిరోజుల్లో 23,592 మె.ట.యూరియా వస్తోందన్న అధికారులు.. యూరియా బ్లాక్‌మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్న సీఎం చంద్రబాబు.. ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి నడ్డాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు. కాకినాడకు వచ్చే నౌకలో 7 రేక్‌ల యూరియా ఏపీకి ఇవ్వాలని కోరిన సీఎం.. సీఎం చంద్రబాబు విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నడ్డా. రబీ సీజన్‌లో యూరియా పంపిణీకి ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం చంద్రబాబు.. క్షేత్రస్థాయికి వెళ్లి ఎరువులపై రైతులు భరోసా ఇవ్వాలని కోరిన సీఎం.. కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లు, మద్దతు ధరపై సీఎం సమీక్ష. క్వింటా ఉల్లి ధర రూ.1,200 తగ్గకుండా చూడాలని సీఎం స్పష్టం.. క్వింటా ఉల్లి రూ.1,200 తగ్గితే, మిగిలిన డబ్బు ప్రభుత్వం చెల్లిస్తుందన్న సీఎం. అరకు కాఫీకి సోకిన కాయ తొలుచు తెగులుపై సీఎం చంద్రబాబు సమీక్ష.. కాయ తొలుచు తెగులు ఇతర ప్రాంతాలకు సోకకుండా చర్యలు చేపట్టాలన్న సీఎం. తురకపాలెం గ్రామ ఆరోగ్య పరిస్థితిపై నిత్యం సమీక్షించాలని సీఎం ఆదేశం.. ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌరసేవలపై సీఎం చంద్రబాబు సమీక్ష. పౌరసేవల సంతృప్తిస్థాయిపై ప్రతీవారం సమీక్షిస్తానని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో రేవంత్ కీలక నిర్ణయం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

నిన్న సీఎం, మంత్రులను కలిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేలు స్పీకర్ నోటీసులకు సమాధానం ఇవ్వడానికి.. గడువు కోరాలని సమావేశంలో నిర్ణయం ఇప్పటికే ఏజీ సలహా తీసుకున్న సీఎం రేవంత్ రెండు, మూడురోజుల్లో మళ్లీ భేటీ కావాలని నిర్ణయం తమ సమస్యలను సీఎంకు తెలిపిన ఎమ్మెల్యేలు స్థానిక కాంగ్రెస్ నేతలతో విభేదాలపై సీఎంకు ఫిర్యాదు అభివృద్ధికి సహకరించడం లేదని ఆరోపణలు పలువురు నేతలుఇబ్బందులుపెడుతున్నారని ఆవేదన చర్చలతో వర్గవిభేదాలు పరిష్కరించుకోవాలని సీఎం సూచన సంక్షేమం, అభివృద్ధి ముందుకు సాగాలన్న సీఎం రేవంత్.

## పతాక స్థాయికి 'కూటమి'

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**



ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి.. ఈ నెల 10వ తేదీ(బుధవారం)నాటికి 15 నెలలు నిండుతున్నాయి. ఈ క్రమంలో కూటమి బలాన్ని మరింత పెంచుకునేందుకు, ప్రస్తుతం ఉన్న బలాన్ని ప్రజల ముందు చాటేందుకు మూడు పార్టీలు సర్వసన్నద్ధమవు తున్నాయి. గత 2024 ఎన్నికల సమయంలో టీడీపీ–బీజేపీ–జనసేనలు ఉమ్మడిగా ప్రజల మధ్యకు వెళ్లాయి. వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి అధికారంలోకి వచ్చాయి. ఉమ్మడిగానే సీట్లు పంచుకున్నాయి. అధికారంలోకి వచ్చాక ఉమ్మడిగానే పదవులు కూడా పంచుకున్నాయి. ఎక్కడో క్షేత్రస్థాయిలో చిన్న చిన్న విభేదాలు వివాదాలు మినహా కూటమి బాగానే ఉంది.

ఇక, ప్రభుత్వం పరంగా కూడా కూటమి నాయకులు కలసి కట్టుగానే ముందుకు సాగుతున్నారు. ఎవరూ విభేదించుకోకపోగా.. ఉన్నతస్థాయిలో కీలక నేతలు తరచుగా ఉమ్మడి కార్యక్రమాలకు హాజరవుతున్నాయి. ఢిల్లీ పెద్దలతోనూ సానుకూల సంబంధాలను కొనసాగిస్తున్నారు. దీంతో కూటమి పార్టీల బలం స్పష్టంగా తెలుస్తోంది. ఇక, భవిష్యత్తులోనూ కూటమి పార్టీలు కలిసే ఉంటాయన్న సంకేతాలు ఇచ్చేందుకు.. వచ్చే నాలుగేళ్ల పాలనను మరింత ప్రజారంజకంగా ముందుకు తీసుకువెళ్లేందుకు కూడా సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో ఈనెల 10న అనంతపురం వేదికగా.. 'సూపర్ సిక్స్–సూపర్ హిట్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఈ కార్యక్రమంలో ఈ 15 మాసాల కాలంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతోనే సరిపుచ్చకుండా.. భవిష్యత్తు కార్యాచరణను కూడా వినిపించనున్నారు. మరింత కట్టుదిట్టమైన బంధంతో ముందుకు సాగాలన్నది కూటమి పార్టీల నేతల ముఖ్య ఉద్దేశం. క్షేత్రస్థాయిలో కొన్ని కొన్ని పొరపాట్లు, ఇబ్బందులు వచ్చినా.. వాటిని అక్కడికే పరిమితం చేయడంతోపాటు.. రాష్ట్రంపై వాటి ప్రభావం పడకుండా చూస్తున్న విషయం తెలిసిందే. మరీ ముఖ్యంగా పార్టీల అధినేతల స్థాయిలో కూటమి బలంగా ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయనున్నారు. తద్వారా.. భవిష్యత్తు రాజకీయ వ్యూహాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేస్తారు.


ఇదొక్కటే కాకుండా.. ప్రజలకు మరింతగా సేవలు అందించేందుకు కూడా.. ఈ వేదిక ద్వారా కూటమి ప్రభుత్వం సంకల్పం చెప్పుకొంది. వాస్తవానికి కూటమి అనగానే ఏడాదిలోనే పొరపొచ్చాలు వచ్చే పరిస్థితి ఉంది. గతంలోనూ అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. కానీ, ఈ సారి మాత్రం దీనికి భిన్నంగా.. ముందుకు సాగాలన్నది, వచ్చే ఎన్నికల నాటికి కూడా వైసీపీకి అవకాశం లేకుండా సర్కారును ఏర్పాటు చేసుకోవాలన్నది కూటమి నాయకుల వ్యూహం. అందుకే బుధవారం నిర్వహించే కార్యక్రమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్రం నుంచి కూడా నాయకులు వస్తున్నట్టు తెలిసింది. ఇక, రాష్ట్రస్థాయిలో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ నాయకులు పాల్గొంటారు.













**జీవితం ఎవరు నేర్పుతారు ...?**
**జీవితం ఎక్కడ నేర్పబడుతున్నది ..?**
**ఏ కార్పొరేట్ స్కూల్ లోనో ..కాలేజీలోనే ...కాదు**
**నీ ఇంట్లో ...నీ ఆకలిలో ...నీ అవమానంలో ..**

నీ కుటుంబంలో నీ తల్లిదండ్రుల పేదరికంలో వారి చెమట చుక్కలో ...ఎవరో వచ్చి ఏదో మోటివేషన్ చేస్తే అది క్షణాలు ...మహా అయితే రోజులే ..కానీ నీ కష్టం ...నీ కుటుంబ పరిస్థితి ...నిన్ను ఎల్లప్పుడూ నిద్ర లేకుండా చేస్తే ...నువ్వు నీ కుటుంబాన్ని అర్ధం చేసుకుంటే ...జీవితంలో నువ్వు గెలుస్తావు ...లేదంటే అదే ఊర్లో సొల్లు కొడుతూ ...వాడి గురించి ..వీడి గురించి పుకార్లు చేస్తూ ...దరిద్రంలో పడి చస్తూ ...బతికేస్తావు ...తమ్ముడు ...నా మాటలు అర్ధం కావాలంటే అనుభవం ఉండాలి లేదంటే కష్టాల్లో ఉండాలి నివాస్ న్యూస్ ఛానల్ చైర్మన్ ప్రకాష్ జాదవ్

## ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం(పి ఎం ఈ జి పి)

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**




ముఖ్య ఉద్దేశం– 18 సంవత్సరాల పైబడిన నిరుద్యోగ యువతకు సబ్సిడీ ద్వారా రుణములు అందించి ఉపాధి కల్పించడం. విద్యార్హత– ఎనిమిదవ తరగతి పాస్ అయిన వారు పది లక్షల పెట్టుబడి పైబడి ఉత్పత్తి తయారీ యూనిట్స్ కు మరియు ఐదు లక్షలు పెట్టుబడి పైబడి సర్వీసింగ్ యూనిట్ కు అర్హులు. 8వ తరగతి పాస్ కాని వారికి పది లక్షల వరకు ఉత్పత్తి తయారీ యూనిట్స్ కు ఐదు లక్షల వరకు సర్వీసింగ్ యూనిట్స్ కు అవకాశం. అమలు చేస్తున్న సంస్థలు:– జిల్లా పరిశ్రమల కేంద్రం(డిఐసి), ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల కమిషన్(కె.వి.ఐ.సి)., ఆంధ్రప్రదేశ్ ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల మండలి(ఏపీకే వి ఐ వి), మరియు కాయర్ బోర్డు ద్వారా కొబ్బరి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నారు. దరఖాస్తు చేయు విధానం::– ఆన్లైన్ ద్వారా(www.kviconline.gov.in/pmegpeportal/)

గమనిక::– నూతనంగా స్థాపించిన యూనిట్స్ కు మాత్రమే సబ్సిడీ వర్తింపు.

సబ్సిడీ వివరములు

జనరల్ కేటగిరి: పట్టణ ప్రాంతంలో 15% గ్రామీణ ప్రాంతంలో 25% 10 శాతం

ప్రత్యేక కేటగిరి:(sc/st/obc/women/min/phc/ex - service):– పట్టణ ప్రాంతంలో 25 % గ్రామీణ ప్రాంతాల్లో 35 % లబ్ధిదారుని వాటా 5% శాతం.

## ఏపీలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు!




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

అమరావతిరాష్ట్ర పాలనా యంత్రాంగంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. తితిదేలోని సీనియర్ అధికారులు, వివిధ శాఖాధిపతులు సహా కలెక్టర్లు, ఎస్పీల వరకు భారీస్థాయిలో బదిలీలకు రంగం సిద్ధమైంది.

## పసుపులేటి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి15 వేలరూపాయలు ఆర్థిక సాహయం అందజేశారు



నివాస్ న్యూస్ ప్రతినిధి

విజయవాడ సీతారాం పురం చెందిన నివాసి పసుపులేటి సాంబశివరాం వారి సతీమణి జీవనం సాగించటం కోసం సాంబశివరాం ఆటో డ్రైవర్ కి వెళ్లి జీవనం సాగిస్తున్నారు కొద్దీ రోజులు క్రితం పేరలాసిస్ వచ్చింది కొద్దీ రోజులు హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకున్నారు ఆ కుటుంబం చాలా చిన్న భిన్నం ఐనది ఆ విషయాన్ని తెలుసుకున్న పసుపులేటి వినోద్ కుమార్ ఆ కుటుంబం కి అండగ నిలబడడాలని సాంబశివరాం కుటుంబ పరిస్థితి వివరించి వారికి పసుపులేటి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్థికసహాయం 15 వేలు అందజేశారు ఇచ్చిన మాట ప్రకారం సోమవారం నాడు పసుపులేటి వినోద్ కుమార్ సాంబశివరాం ఇంటికి వెళ్లి విషయాన్నీ తెలుసుకొని వారిని పరామర్శించి మెరుగైన వైద్యం చేయించుకోమని ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల రీత్యా గ్రామస్తుల సమక్షంలో 15 000 రూపాయలు ఆర్థిక సహాయం బాధిత కుటుంబసభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన యువ డిఫెన్సె అకాడమీ సి ఎం డి పసుపులేటి పి వి రావు 5000 పసుపులేటి సురేంద్ర 5000 రాజ్యశ్రీ ఎడ్యుకేషన్ అకాడమీ డైరెక్టర్ పసుపులేటి రాంప్రసాద్ 2000 పసుపులేటి రూప 1000 పసుపులేటి ఉమామహేశ్వవు 1000 పి వి ప్రసాద్ 500 పసుపులేటి శంకర్ 500 సహకరించారు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వినోద్ పసుపులేటి గోపి పసుపులేటి రాంప్రసాద్ పసుపులేటి చెంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు


## బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం పాల్వంచ నందు ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




నివాస న్యూస్ ప్రతినిధి పాల్వంచ:ఓం శాంతి

ప్రజాపితా బ్రహ్మకుమారీ ఈశ్వరీ య విశ్వవిద్యాలయం పాల్వంచ శాఖ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉదయం 10:30 గంటలకి ఉపాధ్యాయ దినోత్సవం చాలా ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగింది.బాల్యం నుండి ప్రతి ఒక్కరూ గురువునుండే అన్ని విద్యలను నేర్చుకుంటారు. ఒక గురువు మాత్రమే ఇంజనీర్ ని, డాక్టర్ ని,లాయర్ ని,సైంటిస్ట్ ని ఇలా అన్ని వృత్తుల వారిని తయారు చేయగలుగుతారు. కావున గురువు విశిష్టత చాలా ఉన్నతమైనటువంటిది.గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు వారు మనకి జీవన మార్గాన్ని చూపించే దీప స్తంభాలు.గురువు విద్యార్థులకి ప్రేమతో పాఠాలు నేర్పిస్తూ సత్ప్రవర్తనను కూడా బోధించాలని ఈ సందర్భంగా బ్రహ్మకుమారి శ్రీలత తెలియజేశారు. బ్రహ్మకుమారీలు స్థానిక పాల్వంచ శాఖలో ఉపాధ్యాయ దినోత్సవానికి ప్రైవేట్ పాఠశాలలలోనీ ప్రిన్సిపల్స్ ని, కరెస్పాండెంట్స్ ని మరియు టీచర్స్ అందరిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 18 పాఠశాలలనుండి ప్రిన్సిపల్స్ మరియు అనేకమంది టీచర్స్ విచ్చేశారు. బ్రహ్మకుమారి శ్రీలత సుమారుగా 70 మందిని శాలువాతో సత్కరించి ఈశ్వరియ కానుకను కూడా అందించారు.అందరికీ ప్రత్యేకంగా అభినందనలు కూడా తెలియజేశారు.

## జీవితం ఒక వింత నాటక ఒక్కో మనిషిది, ఒక్కో గాథ





పటాన్చెరు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8 బీహార్ నుంచి వలస వచ్చి పటాన్చెరు నియోజకవర్గం బొంతపల్లిలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబం తన కొడుకు చోటు(27) వివాహం తర్వాత తన భార్య ఎవరితోనో వెళ్లిపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఈ దుర్ఘటనతో వారి కుటుంబం దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయింది. ఈ క్లిష్ట సమయంలో ఎండిఆర్ ఫౌండేషన్ మానవతా ధర్మం మరువకుండా వారి అంత్యక్రియలను నిర్వహించి అండగా నిలిచింది.లి మనిషి ఎంత కష్టాల్లో ఉన్నా ఆత్మహత్య పరిష్కారం కాదు. మనసుకు భారంగా అనిపించినప్పుడు మన దగ్గర వాళ్లతో, స్నేహితులతో, సమాజంలో అందుబాటులో ఉన్న సహాయ కేంద్రాలతో మాట్లాడాలి. మనసు విప్పి చెప్పడం వల్లనే సమస్యలకు మార్గాలు దొరుకుతాయి. సదా మీ సేవలో ఎం డి ఆర్ ఫౌండేషన్.

## విద్రోహుల గుండెల్లో నిద్రించిన కాళోజీ తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు

తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు.. ఏ పార్టీ వాడో చూడు ... ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు...ఇప్పటిదాకా ఏం చేశాడో చూడు... పెట్టుకున్న టోపీ కాదు.. పెట్టిన టోపీ చూడు.. అని ఎన్నికల తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడం కోసం కాళోజి నారాయణరావు రాసిన కవిత ఇది.నేడు ప్రజా కవి కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాళోజి నారాయణరావు 1914 సెప్టెంబర్ 9 న కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో కాళోజీ జన్మించారని,తండ్రి రంగారావు,తల్లి రమాబాయి పూర్వీకులు మహారాష్ట్ర నుంచి వచ్చి తెలంగాణలో స్థిరపడ్డారని పేర్కొన్నారు.హైదరాబాద్ లో ఉన్నత విద్యాభ్యాసం చేశాడని కాళోజీ ప్రజలకు ఏది ఆటంకంగా ఉన్న దానిని అక్షరాలతో మాటలతో ఖండిస్తూ వచ్చారని,నైజాం ప్రభువుపై తిరగబడి సమన్వయ పాలన దక్కాలి అన్నది ఆయన ఆశయమని తెలంగాణ కోసం విద్రోహుల గుండెల్లో నిద్రించి ప్రజల మనిషి అయ్యాడని,హైదరాబాద్ విమోచన ఉద్యమంలో కాళోజీది ప్రత్యేక శైలి అని తెలిపారు.హింస ఏ రూపంలో ఉన్న తప్పేనని గట్టిగా చెప్పేవారని ఏదో ఒక పేరుతో ప్రజల ప్రాణాలు తీయడం అంగీకరించలేకపోయేవాడని పేర్కొన్నారు.స్వతంత్ర భారతదేశ%శీ% పూర్తి ప్రజాస్వామికంగా మారకపోతే ఏ రాజ్యమైన ఒకటేనంటూ ప్రజల్లో ప్రజాస్వామ్య భావాలు నాటేందుకు కృషి చేశారన్నారు.ప్రజాక్షేత్రంలో పీడితుల వైపు నిలబడ్డ గొంతుక ధిక్కార పతాక కాళోజీ అని కొనియాడారు.1947లో జాతీయ ఉద్యమంలో పాల్గొన్నందుకు జైలు జీవితం గడపాలని హైదరాబాద్ సంస్థానం విలీనం తర్వాత 1948 సెప్టెంబర్ 26న జైలు నుంచి విడుదలయ్యారని తర్వాత కాళోజి ప్రత్యేక తెలంగాణ కోసం పరితపించాలని పేర్కొన్నారు.ఇదిగో గింజలు రాలి పోతున్నంత మాత్రాన పిట్ట నోట...ఆ పిట్ట గద్ద నోట పడి నేల రాలినంత మాత్రాన జీవితం ముగిసినట్లు కాదు. అక్కడ విత్తనం చెట్టై ఫలవంతమవుతుంది అన్న కాళోజి 2002 నవంబర్ 13న కన్నుమూశారని తెలిపారు.తన శరీరాన్ని వరంగల్ మెడికల్ కాలేజీకి అందించారని ఆయన సేవలకు గుర్తుగా గత ప్రభుత్వం సెప్టెంబర్ 9వ తేదీని తెలంగాణ భాష దినోత్సవంగా ప్రకటించిందని తెలంగాణ భాష, యాసను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రచయితలు, కవులు మరింత కృషి చేయాలని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పిర్యాదు..

ఎన్టివిఎస్ జిల్లా అధ్యక్షులు డిఎస్ వీరేష్ నాయక్..



మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 8 :

మహబూబాబాద్ జిల్లా కేంద్రలోని పోస్ట్ మాట్రిక్ బాలుర వసతి గృహం వార్డెన్ స్థానికంగా ఉండకుండా ఖమ్మం నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ విద్యార్థులకు అందుబాటులో లేని వార్డెన్ తిరుమలరావు పై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడంజరిగింది ఈ సందర్భంగా ఎన్టివిఎస్ జిల్లా అధ్యక్షులు ధర్మంసోత్ వీరేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు మెనూ ప్రకారం రావాల్సిన పౌష్టిక ఆహారాన్ని పెట్టకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తు స్థానికంగా అందుబాటులో ఉండకుండా ఖమ్మం నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా సమయపాలన పాటించకుండా తను ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులు లేకున్నా ఉన్నట్లు తప్పుడు హాజరు వేసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న పోస్ట్ మ్యాట్రిక్ బాలుర వసతి గృహం వార్డెన్ తిరుమల రావు పై విచారణ జరిపి తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తారు. లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఐక్య సంఘాలు ఎన్టివిఎస్ టిబిఎస్ఎఫ్ టిఎన్ఎస్ఎఫ్ టిఎస్ఎఫ్ నాయకులు జి రాజు నాయక్ భూక్యా కళ్యాణ్ సురేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో సచివాలయ ఏర్పాటు కోసం వినతి

సత్తెనపల్లి : పట్టణంలోని 21, 22 వార్డుల ప్రజలకు సచివాల యాన్ని ఆ అవార్డుల పరిధిలోనే ఏర్పాటు చేయాలని సిపిఎం సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి ధరణికోట విమల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. ఆనంద కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజాల సమర్పించిన ఆర్జీలపై సత్వరమే స్పందించాలి జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి





నివాస న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజాల సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె. ఎల్ .బి. హరిప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని , దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఆర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తుల పై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈరోజు ప్రజావాణిలో 86 ఆర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు...

## నాగారం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం:





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి (సెప్టెంబర్ 5వ తేదీన సెలవు రోజు కావున) సోమవారం రోజు నాగారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యులు రాములు , ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి , అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉపన్యాసం ఇచ్చారు. అడ్వకేట్ శ్రీనివాస్, గణేష్ మాట్లాడుతూ మేం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో స్థిర పడ్డాం. మేము చదివిన పాఠశాలకు తిరిగి ఏమైనా ఇవ్వాలనే ఉద్దేశంతో ఛాలెంజ్ ట్రోఫీ నీ ప్రవేశ పెట్టాం. పోయిన ఏడాది కీసర పాఠశాల కి ఈ ట్రోఫీ దక్కింది. (2024-25) ఈ సంవత్సరం మండలం లో ప్రధమ స్థానంలో నిలిచినందుకు ట్రోఫీనీ బహుకరించారు. వచ్చే ఏడాది కూడా నిలుపు కావాలని కోరారు. ముఖ్య అతిథి చంద్రా రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే చదువు కోవాలని పెద్దయిన తరువాత చదువు విలువ తెలిసినా చదవ లేమని, ఉపాధ్యాయుల పట్ల ఉండాలని అన్నారు. కీసర మండల సి ఐ ఆంజనేయులు మాట్లాడుతూ డ్రగ్స్, ఫోన్ కి ఎడిక్ట్ అవ్వవద్దని పిలుపు ఇచ్చారు. విద్యార్థులు అందరికీ 6నెలల్లో షూస్ ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు రవీందర్, శ్రీనివాస్ గౌడ్, బోడ శ్రీనివాస్, జ్యోతి, ఎస్ ఐఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి అరవింద్ కుమార్, రఘు, శ్రీదేవి ,సుమతి ,సంధ్యా రాణి సంధ్యా రాణి, అజీజ్ అహ్మద్, మలోత్ నాయక్, వందన, పద్మ, వరమ్మ,సత్యశ్రీ, సరిత, సంజయ్ రాణి, అర్చన, సుప్రజ,పాండురంగారెడ్డి గాయత్రీ, అర్చన, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు క్లర్క్ జాయ్ మెర్సీ వాలంటీర్ అల్కా , శ్రీవిద్య, పావని, పవిత్ర అటెండర్ లక్ష్మీ, సంధ్య లు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ మరియు వాటర్ సమస్యలను కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి మున్సిపల్ డిఈ సంతోష్ వివరించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి .....






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల నాగారం ఈరోజు నాగారం మున్సిపల్ పరిధి 9 వార్డ్ విజయపురి కాలనీ అనురాగ్ సిరి రెసిడెన్సి లో ఉన్న డ్రైనేజ్ మరియు వాటర్ సమస్యలను కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి మున్సిపల్ డిఈ సంతోష్ వివరించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి .. సానుకూలంగా స్పందించిన

డిఈ సంతోష్ కమిషనర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం అయ్యేటట్టు చేస్తానని అసోసియేషన్ సభ్యులకు చెప్పడం జరిగింది...

## మల్కాజిగిరి పిఎచ్సీలో అరుదైన దంత శస్త్రచికిత్స విజయవంతం

మేడ్చల్ మల్కాజిగిరి సెప్టెంబర్ 8 నివాస్ న్యూస్ ప్రతినిధి



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అధునాతన దంత చికిత్స విభాగం వైద్యులు 43 ఏళ్ల మహిళకు అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. 28-08-2025న రోగి దవడ కుడి భాగంలోని రెట్రోమోలర్ ప్రాంతంలో ఉన్న పాపిలోమాను స్థానిక మత్తుతో తొలగించారు. తీసిన నమూనాను ఆర్మీ డెంటల్ కాలేజీకి బయాప్సీకి పంపగా, రిపోర్టులో అది జైంట్ సెల్ ఫైబ్రోమా అని తేలింది. ఇది పూర్తిగా సాధారణమైన ట్యూమర్ మాత్రమే, క్యాన్సర్ సంబంధం లేనిది అని వైద్యులు వెల్లడించారు. సంక్లిష్టమైన దంత వ్యాధులకైనా, శస్త్రచికిత్స సేవలకైనా మల్కాజిగిరి పిఎచ్సీ అడ్వాన్స్డ్ డెంటల్ కేర్ యూనిట్‌లో డా. వినోద్ ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సీ. ఉమ గౌరి తెలిపారు.

# ఉపాధ్యాయులను అభినందించిన హెచ్ఎం యన్ .చందు




నివాస్ న్యూస్ కిన్నెరసాని

టీచర్స్ డే సందర్భంగా ఐటిఐ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఐఏఎస్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న 10వ తరగతి బోధించు ఉపాధ్యాయులకు సోమవారం నాడు స్థానిక మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు యన్ .చందు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ఐఏఎస్ , ఉపసంచాలకులు మణెమ్మ, స్పెషల్ ఆఫీసర్ డి మధుకర్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్ రావు ఎటిడిఓ చంద్రమోహన్, మరియు ఐటిడిఎ ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.


# టేకులపల్లిలో లంబాడీ ఆత్మగౌరవ ర్యాలీ




నివాస్ న్యూస్ టేకులపల్లి

టేకులపల్లి మండల కేంద్రంలో ఆధ్వర్యంలో లంబాడీ ఆత్మగౌరవ మహా ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ నుంచి మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీగా నిర్వహించిన ర్యాలీ ఎంసిపిడిఒ కార్యాలయం వద్ద ముగిసింది.అనంతరం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో గిరిజన తెగల మధ్య జరుగుతున్న వివాదాలను రాష్ట్ర ప్రభుత్వం ఆపాలని, 1976లో ఎస్టీ జాబితాలో చేర్చిన లంబాడీ, ఎరుకల, యానాది,ఆదివాసి తెగల వివాదాలను సుప్రీంకోర్టుకు సమర్పించాలంటూ డిమాండ్ చేశారు.రాజకీయ ప్రయోజనాల కోసం తెగల మధ్య చిచ్చు పెట్టకూడదని హెచ్చరించారు.ర్యాలీలో పలువురు లంబాడీ రాష్ట్ర జిల్లా మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఎలుకలు కొరికి ఏడుగురు విద్యార్థినులకు అస్వస్థత



వనపర్తి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8

వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్ధారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎలుకలు కొరికి ఏడుగురు విద్యార్థినులకు అస్వస్థత ఆదివారం అర్ధరాత్రి ఘటన జరగగా, ఎలుకలు కొరికిన విషయం బయటకు తెలియకుండా సోమవారం ఉదయం గోపాల్ పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు విద్యార్థినుల పరిస్థితి విషమించడంతో నర్స్ వెంట పంపిన గురుకుల ప్రిన్సిపాల్ విద్యార్థినులకు టీటీ ఇంజక్షన్లు ఇచ్చిన డాక్టర్లు.

# చదువు మనిషికి మూడో విజ్ఞాన నేత్రం: హెచ్ ఎం డాక్టర్ మీరా హుస్సేన్



నివాస్ న్యూస్ మణుగూరు

చదువు మనిషికి మూడో విజ్ఞాన నేత్రమని కూనవరం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ కూనవరం ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చదువు జీవితానికి వెలుగునిస్తుందని, చదువుకో పోతే జీవితం అంధకారంలోకి నెట్టబడుతుందని అన్నారు. భారతదేశం అక్షరాస్యతలో 2041 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసా రచన ఉపన్యాస పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.సారయ్య, టిరుక్మిణి,రేగా జయలక్ష్మీ, అనిత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

## నామినేటెడ్ పోస్టుల భర్తీపై స్పష్టత
## 15 కామారెడ్డి బహిరంగ సభపై చర్చ



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8

హైదరాబాద్ :స్థానిక సంస్థల ఎన్నికలు, బిసి రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టుల భర్తీ, పార్టీ కమిటీలు, జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమ నిర్వహణ, ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించబోయే బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రత్యేకంగా సమావేశం కానున్నది.


ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, కార్పోరేషన్ల చైర్మన్లు హాజరుకానున్నారు. ఇదిలాఉండగా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలన్న ఆలోచనతో నాయకత్వం ఉంది.

అయితే పెండింగ్‌లో ఉన్న అన్ని పోస్టులను మొత్తం ఒకేసారి ఇవ్వకుండా దశల వారీగా ఇవ్వాలని నేతలు భావిస్తున్నారు. ఒకేసారి ఇచ్చినట్లయితే, పదవులు రాని వారు నిరుత్సాహంతో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయకుండా తప్పించుకునే అవకాశం లేకపోలేదన్నది వారి అభిమతం. ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపైనా చర్చించనున్నారు. లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. బిసి రిజర్వేషన్ల కోసం లోగడ కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ ప్రకటించినందున, ఇప్పుడు మళ్ళీ అక్కడి నుంచే బిసి రిజర్వేషన్లను చట్ట పరంగా ఇవ్వలేకపోయినా, పార్టీ పరంగా ఇస్తామని హామీ ఇచ్చేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.

రాహుల్‌కూ ఆహ్వానం

కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభకు హాజరుకావాల్సిందిగా ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీని పార్టీ రాష్ట్ర ఎంపిలు ఆహ్వానించారు. ఇంకా ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖఅర్జున ఖర్గేను, ఏఐసిసి నాయకుడు కెసి వేణుగోపాల్‌ను తదితరులను ఆహ్వానించారు. స్థానిక సంస్థల సమరంలో మెజారిటీ సీట్లు కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. స్థానిక ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సంపాదించడం ద్వారా ప్రభుత్వం చేపట్టిన పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, వారంతా తమతోనే ఉన్నారని చెప్పుకోవడానికి అవకాశం ఉంటుందని కాంగ్రెస్ భావిస్తోంది.

# బీసీలే టార్గెట్గా కవిత, మల్లన్న పార్టీలు?



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8

తెలంగాణ రాష్ట్రంలో బిసి కాన్సెప్ట్ 2 కొత్త పార్టీలు ఎంట్రీకి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఓవైపు తీన్మార్ మల్లన్న ఈ నెల 17న పార్టీ పేరు, జెండాను ఆవిష్కరిస్తారని ప్రచారం జరుగుతుండగా.. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలలోపు పార్టీని ప్రకటించి జెండా, ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కవిత యోచిస్తున్నట్లు సమాచారం. బీసీలను తమ వైపు తిప్పుకోవడానికి వీరిద్దరూ పోటాపోటీగా ప్రయత్నిస్తున్నట్లు చర్చ జరుగుతోంది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8


కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా 31 మంది లబ్ధిదారులకు సంబందించిన రూ.18,07,248 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీటిని లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన వారు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు మన కార్యాలయం నుండి దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 902 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, 587 మందికి ఇప్పటివరకు చెక్కులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. మొత్తం రూ.5,44,41,980 ఇప్పటివరకు అందించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

# అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి కమిటీలు

## అపెక్స్, ఎక్స్‌పర్ట్ కమిటీలను ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం
## అపెక్స్ కమిటీ చైర్మన్‌గా ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. కమకోటి నియామకం
## ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ చైర్మన్‌గా ఎక్స్‌పర్ట్ కమిటీ
## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ కార్యదర్శి భాస్కర్ కాటమనేని

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8

క్వాంటం వ్యాలీని అమరావతిలో నెలకొల్పి, రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి క్వాంటం టెక్నాలజీస్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో, అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏ క్యు సి సి) అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండు కమిటీలను (అపెక్స్, ఎక్స్‌పర్ట్) ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అపెక్స్ కమిటీకి ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. కామకోటి చైర్మన్‌గా, ఎక్స్‌పర్ట్ కమిటీకి ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ చైర్మన్‌గా నియమితులయ్యారు. అపెక్స్ కమిటీలో 14 మంది, ఎక్స్‌పర్ట్ కమిటీలో 13 మంది సభ్యులుగా ఉన్నారు. వీరిలో ఐఐటీలు, ఐఐఎస్సీ, ఇస్రో, సీఎస్ఐఆర్, సీడీఏసీ, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, టీసీఎస్, ఏడబ్ల్యూఎస్, ఎన్వీఐడీఐఏ వంటి దేశీయ, అంతర్జాతీయ సంస్థలకు చెందిన నిపుణులు ఉన్నారు.




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈ రెండు కమిటీలు పనిచేస్తాయి. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ద్వారా చేపట్టే కార్యక్రమాలకు ఈ కమిటీలు మార్గదర్శనం చేయడంతో పాటు సాంకేతిక పర్యవేక్షణను కూడా అందిస్తాయి. ఈ మేరకు కమిటీల యొక్క పాత్ర, బాధ్యతలను తెలియజేస్తూ ప్రభుత్వ కార్యదర్శి భాస్కర్ కాటమనేని ఉత్తర్వులు జారీ చేశారు.

# కోయంబత్తూరు పారిశ్రామిక వేత్తలతో మంత్రి లోకేశ్ భేటీ

## కోయంబత్తూరులో పర్యటించిన మంత్రి నారా లోకేశ్
## స్థానిక పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సమావేశం
## ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం
## పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతుల హామీ
## లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్
## డీపీఆర్‌తో వస్తే చాలు.. మిగతా బాధ్యత ప్రభుత్వానిదేనని వెల్లడి

కోయంబత్తూర్/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8 రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోయంబత్తూరు చేరుకున్నారు. కోయంబత్తూరు ఎయిర్ పోర్టులో తమిళనాడు బీజేపీ నేత అమర్ ప్రసాద్ రెడ్డి, అక్కడి తెలుగు ప్రజలు మంత్రి లోకేశ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కోయంబత్తూరులోని పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉందని తెలిపారు. పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతులతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమదారులు డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టుతో రాష్ట్రానికి వచ్చాక నిర్మాణం పూర్తయ్యే వరకు పూర్తి బాధ్యత మాదే. రాష్ట్రంలో పెద్దఎత్తున వాయు, జల, రోడ్డు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రపదేశ్ లాజిస్టిక్ హబ్ గా అభివృద్ధి




చెందుతోంది. రాష్ట్రంలో అమలు చేస్తున్న పరిశ్రమ అనుకూల విధానాల వల్ల జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఇప్పటికే పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. పరిశ్రమలకు గమ్యస్థానంగా మారిన ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టండి" అంటూ మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

# అభివృద్ధి పయనంలో ఉరుకులు పరుగులు పెడుతున్న ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు. మక్తల్ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ బాగు కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలి నిమజ్జనం సందర్భంగా సిబ్బందిని సత్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి. మక్తల్ నియోజకవర్గం మారుతోందని, మార్పు చెందుతోందని, అభివృద్ధి పయనంలో ఉరుకులు పరుగులు పెడుతోందని రాష్ట్ర పాడి పశుసంవర్ధక ,డెయిరీ ,క్రీడా యువజన , మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా మున్సిపల్, పోలీస్, విద్యుత్, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బందిని మంత్రి వాకిటి శ్రీహరి శాలువా కప్పి సత్కరించారు. నిమజ్జనం సందర్భంగా దాదాపు రెండు రోజులపాటు పూర్తిగా శ్రమించి నిమజ్జనం సజావుగా సాగేందుకు సహకరించిన ప్రభుత్వ సిబ్బందికి, మండపాల నిర్వాహకులకు, భక్తులకు, అదేవిధంగా హిందూ ధార్మిక సంఘాల సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా సహకరించిన సిబ్బందిని సత్కరించడం సంప్రదాయంగా ప్రారంభించామని, గతంలో జాతర సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించడం అనవాయితిగా చేశామన్నారు. కనివిని ఎరుగని రీతిలో గత జాతర ఉత్సవాలను మన్యంకొండ, మంత్రాలయం ఉత్సవాల తరహాలో నిర్వహించామని, రాబోయే జాతరను అందరి సహకారంతో మరింత మెరుగ్గా నభూతో అన్న రీతిలో నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. మక్తల్ తోపాటు మాగనూరు లక్ష్మీనరసింహస్వామి, గుడెబల్లూర్ వెంకటేశ్వర స్వామి, పులిమామిడి రామలింగేశ్వర, ఆత్మకూరు పరమేశ్వర స్వామి,



అమరచింత ఆంజనేయ స్వామి ఉత్సవాలతోపాటు అన్ని మతాలకు చెందిన ఉత్సవాలను సైతం ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. గతంలో అభివృద్ధిలో వెనుకబడిన మక్త నియోజకవర్గం, ప్రస్తుతం మార్పు చెందుతోందని, అభివృద్ధిలో పరుగులు తీస్తోందని అన్నారు. అతి త్వరలో 150 పడకల ఆసుపత్రిని పూర్తి చేసుకుంటున్నామని, కోర్టు త్వరలో ప్రారంభం కానుందని, 150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించబోతున్నామని, ఇంటర్ డిగ్రీ కాలేజీలకు శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నామని, అత్యంత ఆధునిక స్థాయిలో సకల సదుపాయాలతో మినీ స్టేడియం రూపొందబోతోందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, గణేష్ కుమార్, ఎ.రవి కుమార్, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె బి బాలు కు మాతృవియోగం

## సంతాపం తెలిపిన లయన్స్ క్లబ్ కొత్తగూడెం


నివాస్ న్యూస్ సుజాత నగర్

యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పెనగడప ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బిక్కులాల్ మాతృమూర్తి అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య,ఉపాధ్యాయులు సీనియర్ లయన్ షేక్ దస్తగిరి శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజిని, ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రత్నాకర్, ఎ టి ఈ సి జిల్లా అధ్యక్షులు ఇంగ్లీష్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సిసి కెమెరాల ఏర్పాటు పై నిర్లక్ష్యం ఎందుకు

**-మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డ సీనియర్ నేత గుండ్ల మహేందర్ రెడ్డి**




**బొల్లారం: సెప్టెంబర్ 8 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయవలసిన సిసి కెమెరాల విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గత రెండు సంవత్సరాల క్రితమే సిసి కెమెరాల కోసం ఇరవై అయిదు లక్షల రూపాయలు మున్సిపల్ నిధులు కేటాయించారని ఆయన చెప్పారు. ఇప్పటికే బొల్లారం పోలీసు స్టేషన్ పరిధిలో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని కానీ నిధులు విడుదల చేయకపోవడం వల్ల వాటికి ఇంటర్నెట్ సదుపాయం లేకుండా పోయిందని అన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయని కేవలం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే నిధులు విడుదల ఆలస్యం అవుతోందని ఆయన మున్సిపల్ అధికారుల తీరుపై మహేందర్ రెడ్డి మండిపడ్డారు. కమీషనర్లు మారుతున్నారు తప్ప వారి పనితీరు మారడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నా, పోలీసులు త్వరితగతిన కేసులు పరిష్కారం చేయాలన్నా సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి వదిలి తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## చంద్రబాబు కీలక నిర్ణయం


**టీటీడీ నూతన ఈవోగా అనిల్‌కుమార్ సంఘాల్ నియామకం.**




**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

గతంలోనూ ఈవోగా పని చేసిన అనిల్‌కుమార్ సింఘాల్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శిగా శ్యామలరావు బదిలీ. కొంతకాలంగా టీటీడీ పాలనపై సీఎం చంద్రబాబు అసంతృప్తి. ఛైర్మన్ బి.ఆర్ నాయుడుతో తరచూ విబేధాలు. స్వయానా చ0ద్రబాబు హెచ్చరించినా మారని తీరు. దీంతో శ్యామల రావుపై వేటు వేసి, విశేష అనుభవం ఉన్న అనిల్ కుమార్ మరోసారి నియామకం.

## ఏపీ లాసెట్, పీజీ లాసెట్ 2025 అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల



ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION
(A Statutory Body of the Government of A.P)
3rd, 4th, 5th floors, Neeladri Towers, Sri Ram Nagar, 6th Battalion Road, Atmakur (V), Mangalagiri (M), Guntur-522 503, Andhra Pradesh
Web: www.apsche.ap.gov.in, Email: secrtary@apsche.org

T.V.SRI KRISHNA MURTHY
SECRETARY (FAC) & JOINT DIRECTOR

Note.No.APSCHE/CETs-ADMISSIONS/2025 Dt: 09.06.2025

The admission committees have approved the schedules for Online Admissions for (i) AP LAWCET/ AP PGLCET 2025 for admission into regular LLB (3 year and 5 year courses) & LLM (2 year course) (ii) AP EDCET 2025 for admission into B.Ed. and B.Ed. Spl. (H.I.V.I and I.D.) Courses (2 years) and (iii) AP PECET 2025 for admission into B.P.Ed (Two years) & D.P.Ed (Two years) courses are given hereunder.

AP LAWCET / AP PGLCET - 2025

First Phase Convener Quota

| S.No. | Description | From | To |
|---|---|---|---|
| 1. | Admission Committee Meeting | 06-09-2025 | |
| 2. | Issue of Notification | 06-09-2025 | |
| 3. | Publication of Notification on News Papers | 07-09-2025 | |
| 4. | Registration and Processing fee Payment for Web Counseling | 08-09-2025 | 11-09-2025 |
| 5. | Verification of Uploaded Certificates | 09-09-2025 | 12-09-2025 |
| 6. | Web Options Entry | 12-09-2025 | 14-09-2025 |
| 7. | Changing of Web Options | 15-09-2025 | |
| 8. | Release of Seat Allotments | 17-09-2025 | |
| 9. | Self-Joining and Reporting at Colleges | 18-09-2025 | 19-09-2025 |
| 10. | Attending for classes at college | 18-09-2025 | |

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

ఏపీ లా సెట్ 2025 లో ఉత్తీర్ణులైన వారికి - 5 సంవత్సరాలు. 3 సంవత్సరాలు. ఎల్ ఎల్ బి.కోర్సులు, పీజీ లా కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయింది. ది.08/09/25 నుండి 11/09/25 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుంది.

## జర్నలిస్టులను తిట్టిన బెదిరించిన 50,000 వేల జరిమానా, ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష: అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు. పాత్రికేయులను బెదిరించిన. తిట్టిన లేదా కొట్టిన. 50 వేల జరిమానా, ఐదేళ్లు కఠిన కారాగార శిక్షకు వారు అర్హులవుతారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.. ఈ మేరకు గురువారం ఓ కేసు విచారణ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు. తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికాకుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు. సీనియర్ జర్నలిస్టులు ఈ తీర్పును ఆహ్వానించారు.. అలాగే రాజకీయ నాయకుల నుండి ఒక్కింత రక్షణగా సుప్రీంకోర్టు వారి ఈ తీర్పు. ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు...

## మల్లెపూలతో విమానం ఎక్కిన నటికి బిగ్ షాక్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

బ్యాగులో మల్లెపూలు పెట్టుకొని ఆస్ట్రేలియా వెళ్లిన మలయాళ నటి నవ్య నాయర్కు మెల్బోర్న్ ఎయిర్పోర్ట్ అధికారులు రూ.1.14 లక్షల జరిమానా విధించారు. ఓనం కార్యక్రమంలో పాల్గొనేందుకు మెల్బోర్న్ వెళ్లగా ఎయిర్పోర్ట్ చెకింగ్లో మల్లెపూలు కనిపించాయి. ఇది బయో సెక్యూరిటీ చట్టాలకు విరుద్ధమంటూ ఫైన్ వేశారు. పండ్లు, పూలు, విత్తనాల రవాణాతో ప్రయాణికులకు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ఈ చట్టాలు రూపొందించారు.

## ఇంస్టాగ్రామ్ లో ప్రేమించుకున్నాం కడుపు చేసి వదిలేసాడు




**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

వివరాల్లోకి వెళితే గుంటూరు నంబూరు గ్రామానికి చెందిన బండ్ల దీపిక ఇంస్టాగ్రామ్ లో పరిచయమై తనను నమ్మించి ఐదు నెలల కాలంలో ప్రేమించుకొని పెళ్లి చేసుకుని తనను గర్భవతి నీ చేసి నువ్వు నాకు నచ్చలేదు నువ్వు వాడితో తిరిగావు వీడితో తిరిగావు అని అసభ్యకరంగా మాట్లాడుతూ నాపై అక్రమ సంబంధాలు అంట కట్టే నేను ఒక ఎస్సీ కులానికి చెందిన అమ్మాయిని అని చెప్పి ప్రేమించి పెళ్లి చేసుకొని ఇలా నన్ను వదిలేయాలని చూస్తున్నాడు ఇప్పుడు నాకు ఒక తొమ్మిది నెలల బాబు తనది పల్నాడు జిల్లా నరసరావుపేట రెడ్డిపాలెం గ్రామానికి చెందిన పోలం సాయి వెంకటేశ్వర్ రెడ్డి నన్ను వదిలించుకోవాలని చూస్తున్నాడు అంటూ ఈరోజు గుంటూరు జిల్లా ఎస్పీ ఆఫీసులో ఫిర్యాదు బాధితురాలు.

## పరీక్షల వ్యవస్థనే నాశనం చేస్తున్నారు

న్యూఢిల్లీ : నివాస్ న్యూస్ ప్రతినిధి పబ్లిక్ ఎగ్జామ్స్‌లో ఒకరికి బదులుగా మరొకరు పరీక్ష రాయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి వ్యక్తులు మొత్తం పబ్లిక్ ఎగ్జామ్స్ వ్యవస్థనే నాశనం చేస్తున్నారని వ్యాఖ్యానించింది. వీరివల్ల మిగిలిన అనేకమంది అభ్యర్థులు బాధపడుతున్నారని తెలిపింది. 2003లో వచ్చిన బాలీవుడ్ సూపర్‌హిట్ చిత్రం 'మున్నాభాయ్ ఎంబిబిఎస్'ను ప్రస్తావిస్తూ ఆ చిత్రంలో మున్నాభాయ్ తరపున మరొకరు పరీక్ష రాస్తారని, అలాంటి 'మున్నాభాయ్ లోపలే ఉండాలి' అని పేర్కొంది. గతేడాది డిసెంబరు 15న ఉత్తరప్రదేశ్‌లోని ఒక పాఠశాలలో నిర్వహించిన సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటి టెస్టు (సిటిఇటి)లో ఒక అభ్యర్థికి బదులుగా మరొక వ్యక్తి పరీక్ష రాసాడని కేసు నమోదైంది.

## పాఠశాల స్థాయి నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

**-ఘనంగా ముగిసిన పటాన్చెరు మండల స్థాయి స్కూల్ గేమ్స్**

**-ఫెడరేషన్ క్రీడోత్సవాలు రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల నిర్వహణకు కసరత్తు**

**-పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చేరు: సెప్టెంబర్ 8 (నివాస న్యూస్ ప్రతినిధి) పాఠశాల స్థాయి నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పటాన్చెరు మండల స్థాయి క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్ 14, అండర్ 17 కోకో, వాలీబాల్, కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రీడల ద్వారా శారీరకదారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. పటాన్చెరు కేంద్రంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం నుండి జిల్లా స్థాయిలో పోటీ పడే క్రీడాకారులకు ట్రాక్ సూట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్య శాఖ అధికారి నాగేశ్వర్ రావు నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్ వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఫ్ టి సి ఐ ఐ రెడ్ హిల్స్

**డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే సెలెబ్రేషన్స్**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

హాజరైన కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ చొరవతో ఐటిఐ చరిత్రలోనే మొదటి సారి టీచర్స్ డే సెలెబ్రేషన్స్ మొత్తం 61 ఏ టి సి లకు గాను 54 ఏటిసిల్లో 100 శాతం అడ్మిషన్స్ పూర్తి 100 శాతం అడ్మిషన్స్ పూర్తి చేసినవారికి ప్రోత్సాహకంగా సన్మాన కార్యక్రమం 54 కాలేజీల ప్రిన్సిపల్స్, 10 మంది ఉమ్మడి జిల్లాల స్పెషల్ ఆఫీసర్స్, 34 మంది వైస్ చైర్మన్లకు, 20 మంది ట్రైనింగ్ ఆఫీసర్స్, 32 మంది డిప్యూటీ ట్రైనింగ్, అసిస్టెంట్ స్కిల్ ట్రైనింగ్ ఆఫీసర్లకు సన్మానం చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, లేబర్ అడిషనల్ కమిషనర్ గంగాధర్ కార్యక్రమంలో భాగంగా జీ-గేట్ పోస్టర్ ను రిలీజ్ చేసిన మంత్రి వివేక్ వెంటకస్వామి, అధికారులు వివేక్ వెంకటస్వామి, మంత్రి ఏటిసి సెంటర్లో 98 % అడ్మిషన్ వచ్చాయంటే.. చాలా సంతోషం అయింది ఏ ఇన్స్టిట్యూట్ కు అయినా అడ్మిషన్స్ అంశం ఛాలెంజింగ్ అంశం దానకిషన్ ఆలోచనతో డిపార్ట్మెంట్ అన్ని ఒకే తాటి మీదికి తెస్తున్నారు. ఐటిఐ లను మోడర్న్ నైజ్ చేయడం ఒక ఎత్తు అయితే.అడ్మిషన్స్ పెంచలానేది చాలా చాలెంజింగ్ అంశం టీచర్ మాట ప్రకారం ముందుకు వెళ్లిన విద్యార్థులు సక్సెస్ సాధిస్తారు... నేను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదుకున్న.. టాప్ 10 కంపెనీలకు సీఈఓ లు గా పని చేస్తున్నారు ప్రిన్సిపల్స్, టీచర్స్ ఎఫర్ట్ తో పని చేస్తేనే... సక్సెస్ ఉంటది...సమాజంలో ఎవరికి లేని గౌరవం కేవలం టీచర్స్ కు మాత్రమే ఉంటది... ఏ టి సిల్లో 539 అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల నియామకం కోసం సీఎం ను కలిసి చెప్తాను సాఫ్ట్ స్కిల్స్ విద్యార్థులకు చాలా ముఖ్యం.. అవి లేకపోతే విద్యార్థులకు ఉద్యోగాలు రావు... కాబట్టి దీనిమీద దృష్టి పెట్టండి స్కిల్ ఉన్న వారికి..ఉద్యోగ అవకాశాలు చాలా ఉన్నాయి... ఉద్యోగం కావాలనే తపన ఉండాలి ఆ తపన ఉన్నపుడే ఉద్యోగం వస్తుంది సొంత పిల్లలు అనుకోని పని చేయగలగితే మనం సక్సెస్ అవుతాం.. మనం అందరం కలిసి ఏటీసీలను ముందుకు తీసుకెళ్లాలి మార్కెట్ లో ఏటిసి లను ప్రమోట్ చేయాలి

## ప్రైవేటు దవాఖానాలో దారుణం పేషంట్‌పై మేల్ నర్సు లైంగికదాడి!




**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

కరీంనగర్‌లో బాధితురాలి ఫిర్యాదుతో మూడు పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కేసు దర్యాప్తు చేస్తున్నామన్న సీఐ జార్జిరెడ్డి కరీంనగర్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం వచ్చిన యువతిపై అక్కడి మేల్ నర్సు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఘటనపై బాధిత యువతి కరీంనగర్ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదులోని వివరాల ప్రకారం.. తీవ్ర జ్వరంతో బాధపడుతున్న యువతి తన తల్లితో కలిసి శనివారం రాత్రి నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చేరుకుంది. ఎమర్జెన్సీ వార్డులో ప్రాథమిక చికిత్స అనంతరం అక్కడే బెడ్ పై పడుకుంది. తల్లి మాత్రం వెయిటింగ్ హాల్ లో నిద్రించింది. ఈ సమయంలో ఆసుపత్రిలో మేల్ నర్సుగా పనిచేస్తున్న యువకుడు తెల్లవారుజామున మత్తు ఇంజెక్షన్ ఇచ్చి, బాధితురాలిపై అత్యాచారం చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. మత్తు తగ్గిన అనంతరం యువతికి అస్వస్థతగా అనిపించడంతో తల్లికి విషయం తెలిపింది. ఆపై తల్లి ఆసుపత్రి సిబ్బందిని నిలదీసింది. వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై స్పందించిన సీఐ జాన్ రెడ్డి మాట్లాడుతూ.. "అత్యాచారం జరిగిందా లేదా అనేది వైద్య పరీక్షల అనంతరం తెలుస్తుంది.

బాధిత యువతిని వైద్య పరీక్షల నిమిత్తం తరలించాం. ఆసుపత్రిలోని సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలిస్తున్నాం" అని తెలిపారు. నిందితుడిని ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# పల్లె నుంచి ప్రఖ్యాతి వరకు పేదల ఆరోగ్యానికి శాస్త్రయాత్ర"

## "ప్రజాసేవను శాస్త్రసేవగా మలచుకున్న బండారుపల్లి ముద్దుబిడ్డ"



ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ ( సెప్టెంబర్ 8)

విద్య ఒక దీప్తి. ఆ దీప్తి కేవలం వ్యక్తిగత జీవితాన్ని వెలిగించడమే కాదు, సమాజాన్నే మార్చగల శక్తి. ఈ మాటకు సజీవ సాక్ష్యం డాక్టర్ సకినాల జీవన్ చంద్ర పటేల్. ములుగు జిల్లా బండారుపల్లి ముద్దుబిడ్డగా జన్మించిన ఆయన, చదువును ఒక వ్యక్తిగత విజయ సాధనం కాదు, సమాజ మార్పు సాధనంగా మార్చుకున్నారు.

విద్యా మూలాలు – సాధారణ పాఠశాలల నుంచి అసాధారణ గౌరవం వరకు

మాజీ సర్పంచ్ సకినాల చంద్రం, కోమల దంపతుల కుమారుడైన జీవన్ చంద్ర పటేల్, తన విద్యా ప్రయాణాన్ని ములుగు పట్టణంలోని సరస్వతి శిశు మందిర్, అరవింద విద్యామందిర్, కాకతీయ హై స్కూల్ నుంచి ప్రారంభించారు. సాధారణ పాఠశాలల్లో చదివినా, ఆయన సాధించిన ఫలితాలు అసాధారణం.

చైతన్య డిగ్రీ కళాశాలలో మైక్రోబయాలజీలో గోల్డ్ మెడల్ సాధించారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయంలో పీజీ మరియు పీహెచ్డీ. పూర్తి చేసి, పరిశోధనలో మూడు కొత్త బ్యాక్టీరియాలను గుర్తించి శాస్త్ర ప్రపంచానికి విలువైన కానుక అందించారు.

శాస్త్రసేవ – అధ్యాపకునిగా, నిర్వాహకునిగా

2006లో ములుగు డిగ్రీ కళాశాలలో మైక్రోబయాలజీ విభాగాన్ని స్థాపించడం ఆయన ప్రయాణానికి మైలురాయి. తరువాత కాకతీయ గవర్నమెంట్ కళాశాల, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసరుగా పనిచేస్తూ ఎనిమిది మంది పరిశోధక విద్యార్థులను శాస్త్ర మార్గంలో ముందుకు నడిపించారు.

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ఆయనను సౌత్ జోన్ కరువు పరిశోధన ఎవాల్యువేటర్గా గుర్తించింది. అంతేకాదు, యుజిసి నోడల్ ఆఫీసర్, అకడమిక్ కౌన్సిల్ సభ్యుడు, బిఓఎస్ సభ్యునిగా కూడా విశేష సేవలు అందించారు.

కొత్త బాధ్యతలు – పేదల ఆరోగ్య సంరక్షకుడిగా

2025 ఆగస్టులో ఆయన ములుగు వైద్య కళాశాలలో మైక్రోబయాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా నియమితులయ్యారు. అలాగే ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ బాధ్యతలు స్వీకరించారు.

డబ్ల్యూహెచ్ఓ, సిడిసి, నేషనల్ హెల్త్ మిషన్ మార్గదర్శకాల ప్రకారం ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్ నియంత్రణ చర్యలు చేపట్టి, పేద ప్రజల ఆరోగ్యానికి శాస్త్రీయ రక్షణ కవచం అందించేందుకు ముందుకు వస్తున్నారు.

ప్రజల స్పందన ఆయన సేవలు అమోఘ జీవన యాత్ర:

తమ జిల్లాకు చెందిన శాస్త్రవేత్త స్థానిక మెడికల్ కళాశాలలోనే సేవలు అందించబోతున్నారన్న వార్తపై ప్రజలు విశేష ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

"సూక్ష్మజీవ శత్రువులను ఎదుర్కొని పేదల ఆరోగ్యాన్ని కాపాడతారు" అన్న నమ్మకం ప్రజల హృదయాల్లో బలపడుతోంది. మేధావులు, విద్యార్థులు, సంఘాలు – అందరూ ఆయనను "స్వార్థం వదిలి స్వగ్రామం కోసం కృషి చేస్తున్న నిజమైన ప్రజాసేవకుడు" అని కొనియాడుతున్నారు.

జీవన తత్వం – తండ్రి మార్గంలోనే విజయం తథ్యం:

మాజీ సర్పంచ్ సకినాల చంద్రం ప్రజాసేవకై కృషి చేసినట్లే, ఆయన కుమారుడు జీవన్ చంద్ర కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. కానీ ఆయన సేవా మార్గం శాస్త్రం ద్వారా ప్రజాసేవ.

ఆయన తత్వం – "చదువు అనేది కేవలం వ్యక్తిగత అభివృద్ధికి కాదు, సమాజ సంస్కరణలకు మూలం కావాలి".

సమాజానికి ఓ మార్గదర్శి:

డాక్టర్ సకినాల జీవన్ చంద్ర పటేల్ జీవితం ఈ తరం యువతకు ఒక మార్గదర్శి. ఆయన నిరూపించారు .

విద్యతోనే మార్పు సాధ్యమని


శాస్త్రంతోనే పేదల ఆరోగ్య సంరక్షణ సాధ్యమని

స్వార్థం లేకుండా స్వగ్రామం కోసం కృషి చేయగలమని

ములుగు జిల్లా గర్వకారణమైన ఈ ప్రయాణం దేశం మొత్తం ఆలోచించాల్సిన అపూర్వ ఘట్టం.

# నువ్వా.. నేనా? ఉపరాష్ట్రపతి ఎన్నికలో రసవత్తర పోరు

**ఆధిక్యంలో ఎన్డీయే అభ్యర్థి**
**క్రాస్ ఓటింగ్‌పై 'ఇండియా' ఆశలు**
**రేపే ఎన్నికలు.. ఫలితాల ప్రకటన**
**న్యూఢిల్లీ: మంగళవారం జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సన్నాహాలు తుది దశకు చేరుకున్నాయి.**



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8

అధికార ఎన్డీయే, ప్రతిపక్ష కూటముల మధ్య తీవ్రమైన పోరు నడుస్తోంది. అయితే, బీజేడీ, బీఆర్ఎస్ సహా మొత్తం 18 మంది ఎంపీలు ఎవరికి ఓటు వేస్తారన్న విషయంలో స్పష్టత లేదు. ప్రస్తుత గణాంకాల ప్రకారం చూస్తే ఎన్డీయే అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్.. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డిపై 439-324 ఓట్ల తేడాతో స్పష్టమైన ఆధిక్యంలో ఉన్నారు. ఇది అన్ని పార్టీల ఎంపీలు తమ పార్టీల విధానాలకు అనుగుణంగా ఓటు వేస్తే, ఇంకా నిర్ణయం తీసుకోని వారి ఓట్లు ఎవరికి వెళ్తాయో పరిగణనలోకి తీసుకోకుండా లెక్కిస్తే వచ్చిన లెక్క. బీజేడీ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్ నుంచి నలుగురు, అకాలీదళ్, జడ్‌పీఎం, వీవోటీటీపీ నుంచి ఒక్కొక్కరు, అలాగే ముగ్గురు స్వతంత్ర ఎంపీలు ఇప్పటికీ తమ మద్దతు ఎవరికి అనేది స్పష్టంగా వెల్లడించలేదు. ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 781గా ఉంది, ఇందులో శిబు సోరెన్ మరణంతో సహా ఏడు ఖాళీలు ఉన్నాయి. బీజేడీకి చెందిన సస్మిత్ పాత్ర, బీఆర్ఎస్‌కు చెందిన కే సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ సరైన సమయంలో పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. అయితే, జేపీఎం, వీవోటీటీపీ ఎంపీలు మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు.

జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఆప్ మద్దతు

ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చిన ఆప్ తమ 10 మంది ఎంపీల మద్దతును జస్టిస్ రెడ్డికి ప్రకటించింది. 11 మంది సభ్యుల వైసీపీ రాధాకృష్ణకు మద్దతు ప్రకటించింది. ఇది రహస్య ఓటింగ్ కాబట్టి, ఇరు పక్షాలు క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఎన్నికలను రాజ్యాంగం వర్సెస్ ఆరెస్సెస్-బీజేపీ పోరుగా అభివర్ణిస్తున్న ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తెలుగు వ్యక్తి అని చెప్తూనే ఇతర రాజకీయ కారణాలను ప్రస్తావిస్తూ టీడీపీ, వైసీపీ, జనసేన ఎంపీలను లక్ష్యంగా చేసుకుని ఓట్లు అభ్యర్థిస్తున్నది. కాంగ్రెస్ లోక్‌సభ విప్ మాణికం ఠాగూర్ ఆదివారం వైసీపీ లోక్‌సభ ఫ్లోర్ లీడర్ మిథున్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ.. మిమ్మల్ని జైలుకు పంపిన టీడీపీ, బీజేపీ అభ్యర్థికి ఓటేస్తారా? లేక రాజ్యాంగాన్ని కాపాడేందుకు పోరాడుతున్న జస్టిస్ రెడ్డికి ఓటేస్తారా? అని ప్రశ్నించారు. ఫలితం ఎలా ఉన్నా, ఈ పోరులో విజయం సాధించాలని ఇండియా కూటమి పట్టుదలగా ఉంది. క్రాస్ ఓటింగ్ జరిగి తమకు విజయం లభిస్తుందని ధీమాగా ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 324 ఓట్లు వచ్చి ఓడిపోయినా.. ఓడిన అభ్యర్థికి లభించిన అత్యధిక ఓట్లు ఇవే అవుతాయి. 2002లో సుశీల్ కుమార్ షిండేకు 305 ఓట్లు లభించాయి. అప్పుడు గెలుపొందిన భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు వచ్చాయి. ఇది ఇప్పటివరకు జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అత్యంత గట్టి పోటీ. మాక్ పోలింగ్‌లో అధికార, విపక్షాలు ఈసారి ఎన్డీయే అభ్యర్థికి 500 ఓట్లు దాటే అవకాశం లేదు. 2022 ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు తమ ఓట్లు వేయకపోవడంతో జగదీప్ ధన్‌ఖడ్‌కు 528 ఓట్లు వచ్చాయి. ఆయన కంటే ముందు ఉపరాష్ట్రపతిగా ఉన్న ఎం వెంకయ్యనాయుడు 516 ఓట్లు పొందారు. బీజేపీ ఇప్పటికే తన ఎంపీలకు ప్రాధాన్యత ఓటింగ్ విధానంలో ఎలా ఓటు వేయాలో శిక్షణ మొదలుపెట్టింది. అటు, ప్రతిపక్షం సోమవారం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో మాక్ పోల్ నిర్వహిస్తున్నది. దీని తరువాత, పార్లమెంట్ అనెక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విందు ఇవ్వనున్నారు. ఓటర్లు తమ ప్రాధాన్యతలను గుర్తించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక పెన్నులను సరఫరా చేస్తుంది. ఓటర్లు తమ బ్యాలెట్ పేపర్‌ను ఈ ప్రత్యేక పెన్నుతో మాత్రమే గుర్తించాలి, వేరే ఏ సాధనాన్ని ఉపయోగించినా చెల్లని ఓటుగా పరిగణిస్తారు.

# తురకపాలెంలో మరో మెలియాయిడోసిస్ కేసు నిర్ధారణ

**గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆరుగురు**
**46 ఏళ్ల వ్యక్తికి మెలియాయిడోసిస్ పాజిటివ్ నిర్ధారణ**
**నేడు సమీక్ష నిర్వహించనున్న సీఎం చంద్రబాబు**
**రేపు గ్రామానికి ఐసీఎంఆర్ బృందం**




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8

గుంటూరు జిల్లా తురకపాలేంలో మెలియాయిడోసిస్ వ్యాధి కలకలం రేపుతోంది. గుంటూరు జీజీహెచ్‌లో ప్రత్యేక వార్డులో చికిత్స పొందుతున్న ఆరుగురిలో ఒకరికి ఈ అరుదైన బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. 46 ఏళ్ల బాధితుని మోకాలిలోని ద్రవ నమూనాను పరీక్షించగా, మెలియాయిడోసిస్ వ్యాధి అని నిర్ధారణ అయింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, మరింత వైద్యపరీక్షల కోసం ఎడమ మోకాలికి ఎంఆర్ఐ స్కానింగ్ చేసినట్లు తెలిపారు. ఇదివరకే ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగికి కూడా మెలియాయిడోసిస్ పాజిటివ్‌గా తేలిన సంగతి తెలిసిందే. ఆయన ఆరోగ్య పరిస్థితి కూడా స్థిరంగానే ఉందని అధికారులు వెల్లడించారు.

గ్రామస్థుల నుంచి పెద్దఎత్తున నమూనాలు

తురకపాలెం గ్రామంలో ఈ నెల 2 నుంచి 7వ తేదీ వరకు, అనుమానిత లక్షణాలతో ఉన్న 72 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా, వారిలో నలుగురికి బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు ఉన్నట్లు తేలింది. మరో 14 మందికి ఎలాంటి ఇన్ఫెక్షన్ లేదని తేలగా, మిగిలిన నమూనాల ఫలితాలు ఇంకా రావాల్సి ఉందని అధికారులు తెలిపారు.

అత్యంత అప్రమత్తంగా అధికారులు

గ్రామంలో ప్రస్తుతం వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య చర్యలు జోరుగా కొనసాగుతున్నాయి. మొత్తం 68 నీటి ట్యాంకులు శుభ్రపరచడంతో పాటు, ఇంటింటికీ ఆహారం, సురక్షిత తాగునీరు సరఫరా చేస్తున్నారు. ఎన్‌సీడీ సర్వేలో భాగంగా 41 అంశాలపై హెల్త్ ప్రొఫైల్స్ రూపొందిస్తున్నారు. ఆదివారం నాటికి 1,364 మంది గ్రామస్తుల రక్త నమూనాలు సేకరించి, పరీక్షలకు పంపించారు.


రేపు గ్రామానికి ఐసీఎంఆర్ నిపుణుల బృందం

కేంద్ర వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో ఐసీఎంఆర్ నిపుణుల బృందం రేపు గ్రామాన్ని సందర్శించనుంది. మంగళగిరి ఎయిమ్స్, గుంటూరు మెడికల్ కాలేజీ, జీజీహెచ్ అధికారులు కలిసి కోర్ టీం ఏర్పాటు చేశారు. ఈ బృందం ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షలు నిర్వహించనుంది.

నేడు సీఎం చంద్రబాబు సమీక్ష

తురకపాలెం గ్రామ పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు సమీక్ష నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గ్రామస్థుల ఆరోగ్య సమాచారం ఆధారంగా హెల్త్ ప్రొఫైల్స్‌ను సిద్ధం చేసే పనులు వేగంగా సాగుతున్నాయి.

# ఏరోజు చేస్తే ఏ ఫలాలు మహాలయ పక్ష ప్రారంభం సందర్భంగా



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8

ఈ మహాలయ పక్షాలలో ఏరోజు శ్రాద్ధ కర్మలు ఆచరిస్తే ఎలాంటి శుభఫలితాలు వస్తాయో వివిధ శాస్త్రాలు పురాణాలు స్పష్టంగా వివరించాయి. మఖ నక్షత్రం పిత్రు దేవతలకు సంబంధించింది. ఈరోజు చేసిన శ్రాద్ధకర్మ, అక్షయ ఫలాలనిస్తుంది, పాడ్యమినాడు చేస్తే, ధన సంపద లభిస్తుంది. ద్వితీయనాడు చేస్తే రాజయోగం, యశోసంపద వస్తుంది. తృతీయనాడు చేస్తే శత్రువునుంచి వచ్చే హాని తప్పుతుంది. శత్రువులే మిత్రులవుతారు. చతుర్థినాడు చేస్తే ధర్మగుణంతో పాటు ఇష్టకామ్యాలు నెరవేరుతాయి. పంచమినాడు చేస్తే ఇంటిలో శ్రీమహాలక్ష్మి స్థిర నివాసం మంచి సంతానం కలుగుతుంది. షష్టినాడు చేస్తే దేవతలు, పిత్రుదేవతలు సదా నిన్ను రక్షిస్తూనే ఉంటారు. సప్తమినాడు చేస్తే యజ్ఞం చేసిన పుణ్యఫలం వస్తుంది. అష్టమినాడు చేస్తే ఇంట ఏ లోటూ ఉ ండదు. ధనబలం బుద్ధిబలం రెండువస్తాయి. నవమి రోజు చేస్తే అనుకూలవతీ అయిన భార్య మంచి సంతానం కలుగుతుంది. దశమినాడు చేస్తే పశుసంపద, పుష్కలంగా పాడిపంటలు కలుగుతాయి. ఏకాదశినాడు చేస్తే గోదాన ఫలం, కన్యాదాన ఫలం లభిస్తుంది. జ్ఞాన భిక్ష అందుతుంది. ద్వాదశినాడు చేస్తే అన్నానికి లోటుండదు. సమాజాభివృద్ధికి సేవ చేసే శక్తి వస్తుంది. త్రయోదశినాడు చేస్తే సంతానాభివృద్ధి జరిగి వీరికి గౌరవం లభిస్తుంది. చతుర్దశి రోజు చేస్తే ఆయుధాల వల్ల ప్రాణభయం ఉండదు. అకాలమృత్యువు ఉండదు. ఇక అమావాస్య రోజు శ్రాద్ధకర్మలు చేస్తే సమస్త లాభాలు, విజయాలు, కీర్తి ప్రతిష్టలు కోరి వరిస్తాయి. ఈ ఫలితాలు త్రికరణ శుద్ధిగా చేస్తేనే అందుతాయి.

# మ్యాట్రిమోనీలో పరిచయం బిట్ కాయిన్ పేరుతో యువతి వల రూ. 27 లక్షలకు పైగా స్వాహా!

**మ్యాట్రిమోనీ సైట్‌లో యువకుడికి ఓ మహిళతో పరిచయం**
**లండన్‌లో ఉంటున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించిన వైనం**
**బిట్ కాయిన్ ట్రేడింగ్‌లో భారీ లాభాలంటూ ఆశ**
**విడతలవారీగా రూ. 27.50 లక్షల పెట్టుబడి పెట్టిన యువకుడు**
**రూ.1.34 కోట్ల లాభం వచ్చిందని నమ్మించి, విత్‌డ్రాకు కమీషన్ డిమాండ్**
**డబ్బు ఇవ్వకపోవడంతో అకౌంట్ బ్లాక్.. సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు**



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8

పెళ్లి చేసుకుంటానని మ్యాట్రిమోనీ వెబ్‌సైట్ ద్వారా పరిచయమైన మహిళ మాటలు నమ్మి ఓ యువకుడు భారీగా మోసపోయాడు. బిట్ కాయిన్ ట్రేడింగ్ పేరుతో సైబర్ నేరగాళ్లు వేసిన వలలో చిక్కి ఏకంగా రూ. 27.50 లక్షలు పోగొట్టుకున్నాడు. హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్ట ప్రాంతంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం చాంద్రాయణగుట్టకు చెందిన యువకుడికి ఓ ప్రముఖ మ్యాట్రిమోనీ వెబ్‌సైట్‌లో యువతి పరిచయమైంది. తాను చెన్నైకి చెందిన వ్యక్తినని, ప్రస్తుతం లండన్‌లో నివసిస్తున్నానని చెప్పింది. కొంతకాలం మాట్లాడుకున్న తర్వాత ఇద్దరూ ఒకరినొకరు ఇష్టపడి పెళ్లి చేసుకోవాలని నిర్ణయ

# రష్యాపై మరిన్ని సుంకాలు: ట్రంప్



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8

రష్యాపై మరిన్ని సుంకాలు విధిస్తామని (యు ఎస్) అధ్యక్షుడు ట్రంప్ స్పష్టం చేశారు. 'రష్యాపై సెకండ్ ఫేస్ టారిఫ్కు సిద్ధంగా ఉన్నారా?' అని రిపోర్టర్ ప్రశ్నించగా.. 'నేను రేడీగా ఉన్నాను' అని ఆయన సమాధానమిచ్చారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్న దేశాలపై కూడా అదనపు సుంకాలు విధించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. భారత్, చైనా వంటి దేశాలపై మరిన్ని సుంకాలు విధించాలని %ఖూ% ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ కూడా అన్నారు.

# సోమవారం రోజు దిల్లీకి మంత్రి నారా లోకేష్.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా దిల్లీకి మంత్రి లోకేష్. ఎంపీలంతా ఎన్డీఏతో సమన్వయం అంశాలను పర్యవేక్షించనున్న లోకేష్


# వీసా ఇంటర్వ్యూలు.. భారతీయులకు అమెరికా మరో షాక్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

వీసా ఇంటర్వ్యూల విషయంలో భారతీయులకు మరో షాక్ తగిలింది. నాన్-ఇమిగ్రెంట్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఇకపై మరో దేశంలో ఇంటర్వ్యూకు హాజరయ్యే అవకాశం లేదని అమెరికా తెలిపింది. వారు సొంత దేశంలోనే ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం షెడ్యూల్ చేసుకోవాలని పేర్కొంది. ఈ ప్రభావం భారత్‌తో పాటు వివిధ దేశాలపై పడనుంది. గతంలో షార్ట్ టర్మ్ వీసాదారులు గడువు తీరిన తర్వాత అమెరికాలోనే మళ్లీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వీలుండేది.

# చర్లపల్లి రూ.12,000 కోట్ల విలువైన డ్రగ్స్ కేసులో సంచల విషయాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

డ్రగ్స్ గుట్టురట్టు చేయడానికి హైదరాబాదులో ఓ కంపెనీలో రోజు వారి కూలీగా వెళ్లి, గుట్టురట్టు చేసిన ముంబై పోలీసులు కానిస్టేబుల్‌ను ఆ కంపెనీలోకి కూలీగా పంపి.. డ్రగ్స్ తయారీ జరుగుతున్నట్లు పక్కాగా నిర్ధారించిన తర్వాతే చర్లపల్లిలోని వాగ్దేవి ల్యాబ్‌లో మెరుపు దాడులు చేసిన ముంబై పోలీసులు ప్రధాన నిందితుడు శ్రీనివాస్, విజయ్ ఓలేటి, తానాజి పట్వారీ అరెస్ట్.

# సీఎం చంద్రబాబు ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన కేంద్రం.



Tirupati - Shirdi: చంద్రబాబు ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం.. ఇకపై రోజూ తిరుపతి-షిర్డీ రైలు సర్వీసు

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

తిరుపతి–శిర్డీ మధ్య రోజూ రైలు నడిపేందుకు కేంద్రం అంగీకారం. ఇప్పటివరకు తాత్కాలికంగా నడిచే సర్వీసును రెగ్యులర్ చేస్తున్నట్లు ప్రకటన. రైలు నడిపేందుకు అంగీకారం తెలుపుతూ చంద్రబాబుకు అశ్వినీవైష్ణవ్ లేఖ. తిరుపతి–శిర్డీ మధ్య 07637/07638 నంబర్ రైలు నడిపేందుకు అంగీకారం. రేణిగుంట, ధర్మవరం, రాయచూర్, షోలాపూర్, దౌండ్ మీదుగా రైలు.

# చోడవరం సబ్ జైలు నుండి పరారైన రిమాండు ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్న విశాఖ సిటీ పోలీస్



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

విశాఖపట్నం సిటీ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు, అనకాపల్లి పోలీసు వారు అందించిన సమాచారం మేరకు నిన్న అనగా తేది 05-09-2025 సాయంత్రం చోడవరం సబ్-జైలు సిబ్బందిపై దాడి చేసి, వారిని గాయపరిచి సబ్ జైలు నుండి తప్పించుకున్న నిందితుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా గాలింపు చర్యల్లో భాగంగా, విశాఖపట్నం సిటీ ఎఫ్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణలో నాలుగు సి టి ఎఫ్ బృందాలు నగరంలోని రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్ లు, వారి నివాస స్థలాలు మరియు హోటల్ లు, హాస్టల్ లలో గత రాత్రి నుంచి సోదాలు నిర్వహిస్తుండగా, ఈరోజు తేది 06-09-2025, ఎస్ ఐ.భరత్ కుమార్, మరియు పి సి 3845 ఎస్.కె బక్షి, పిసి 4128 జరార్ హుస్సేన్, రాంనగర్, గొల్లలపాలెం ఏరియా లో వెతుకుచుండగా, రాంనగర్ గొల్లలపాలెం ఎస్ బి ఐబ్యాంకు సమీపంలో సదరు అనకాపల్లి సబ్ జైలు నుండి తప్పించుకున్న నిందితులను చాకచక్యంగా పట్టుకోవడమైనది. ఈ సమయంలో అక్కడే ఉన్న S సంతోష్, పిసి1073, ఏపీ ఎస్. పి 16th బెటాలియన్ అనువారు ముద్దాయిలను పట్టుకోవడంలో సిటిఎఫ్ టీం కు సహకరించినారు.

నిందితుల వివరాలు

1) నక్క రవి కుమార్ S/O అప్పల రాము, వయస్సు 30 సంవత్సరాలు, కులం

# దసరాకు ముందే శుభవార్త.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. అకౌంట్లోకి డబ్బులు.!




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగులకు శుభవార్త వినిపించింది. సీపీఎస్ ఉద్యోగులకు మొదటి విడత డీఏ బకాయిలను విడుదల చేసింది. సీపీఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏ బకాయిలను విడతల వారీగా చెల్లించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే మొదటి విడత డీఏ బకాయిలు విడుదల చేశారు. అందులో భాగంగా ఒక్కో ఉద్యోగికి రూ. 40000 నుంచి రూ.70000 వరకూ సోమవారం రోజున వారి అకౌంట్లలో జమ చేశారు. మిగిలిన వారికి విడతల వారీగా డీఏ బకాయిలు చెల్లించనున్నారు. ఒక్కో ఉద్యోగికి రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ డీఏ బకాయిలు చెల్లించనున్నారు. మరోవైపు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఏపీ సచివాలయ సీపీఎస్ ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది.

పెళ్లైనా సరే, నాకు ఆమే కావాలి.. ఇదేం పైత్యం సామీ,

అతగాడు ఏం చేశాడంటే?

మరోవైపు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ఇటీవల ఏపీఎన్జీవో నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ విధానం ద్వారా నష్టం జరుగుతుందని అన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామంటూ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై ఏపీ సీపీఎస్ఏ ఆధ్వర్యంలో విజయవాడలో ఇటీవల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. దేశంలో ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సీపీఎస్ విధానం రద్దు చేసి.. పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరారు. అప్పటి వరకూ పోరాడతామని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఉద్యోగుల సంఘం స్పష్టం చేసింది.

ఏపీలో వారికి మంచి ఛాన్స్.. ష్యూరిటీ లేకుండానే

రూ.2 లక్షల వరకూ రుణం.. !

మరోవైపు ఏటా సెప్టెంబర్ ఒకటో తేదీని సీపీఎస్ ఉద్యోగులకు బ్లాక్ డే అని ఉద్యోగ సంఘాలు నిరసన కార్యక్రమాలు చేపడుతూ ఉంటాయి. సెప్టెంబర్ ఒకటి 2004 తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల్లో చేరినవారికి సీపీఎస్ అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీని బ్లాక్ డేగా పేర్కొంటూ ఉంటారు. ఈ క్రమంలోనే ఇటీవల కూడా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

ఏపీ ప్రజలకు అదిరిపోయే వార్త.. దసరాకు మరో గుడ్ న్యూస్.!

అలాగే సీపీఎస్ బదులుగా ఓపీఎస్ అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదికి పైగా అవుతోందని ఇప్పటికైనా తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సీపీఎస్ ఉద్యోగులు కోరుతున్నారు. వైసీపీ హయాంలో సీపీఎస్ బదులుగా జీపీఎస్ ఆలోచన చేసిన సంగతి తెలిసిందే.

# హైదరాబాద్‌లో భారీగా రద్దయిన పెద్ద నోట్లు పట్టివేత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 8**

హైదరాబాద్ నగరంలో భారీగా రద్దయిన పెద్ద నోట్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. నారాయణగూడలో తనిఖీలు చేపట్టిన పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 3 బ్యాగులు స్వాధీనం చేసుకోగా.. వాటిలో రూ. 2కోట్లు విలువైన రద్దయిన రూ.500, రూ.1000 నోట్లు ఉన్నట్లు గుర్తించారు. వాటిని పోలీసులు జప్తు చేశారు.

# యంనంపేట్ లో విచ్చలవిడిగా అనుమతులకు మించి అక్రమ కట్టడాలు పట్టించుకోని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు....







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం


మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ యంనంపేట్ లో విచ్చలవిడిగా అనుమతులకు మించి అక్రమ కట్టడాలు పట్టించుకోని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు. రెండవ వార్డ్ యంనంపేట్ నుండి పోచారం మున్సిపాలిటీ కార్యాలయం దూరంగా ఉన్న కారణంగా నా మరి టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్లక్ష్యమా అంతటి భారీ నిర్మాణాలు జరుగుతున్న ఎందుకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పట్టించుకోవడం లేదు టౌన్ ప్లానింగ్ సిబ్బంది ముడుపులకు అలవాటు పడి పట్టించుకోవడం లేదా అంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు స్థానిక మున్సిపాలిటీకి రాబడి భారీ ఎత్తున గండి పడుతున్నప్పటికీ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఎందుకు పట్టించుకోవడం లేదు అంటూ స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అక్రమ కట్టడదారుల తో కుమ్మక్కై ఈ వ్యవహారం నడిపిస్తున్నారని ఇలా అక్రమ నిర్మాణదారులకు సహకరించే అధికారులపై తక్షణమే ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకొని స్థానిక మున్సిపాలిటీ రాబడిని కాపాడాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

# 9న హనుమకొండలో జరిగే శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి

**లంబాడీల మీద విష ప్రచారం మానుకోవాలి.**

**లావుడియా పల్లవి రాజు నాయక్ లంబాడా ఐక్యవేదిక లైవ్**

**ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కార్పొరేటర్ రవి నాయక్ జవహర్ లాల్**





**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 8 న్యూస్**

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొంతమంది కుట్రలు పన్నుతున్నారని దీన్ని ఎవరు కూడా సహించరని లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ అన్నారు. రెండోవ డివిజన్ బాలాజీ బంజారా కాలనీ గుండ్ల సింగారం లో లంబాడి జేఏసీ నాయకులు లావుడియా అనూష రవి నాయక్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న హనుమకొండ జిల్లాకేంద్రంలో లంబాడీల శాంతిర్యాలీకి ప్రతి ఒక్క లంబాడ బిడ్డ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా లంబాడీలను ఏమి చేయలేరని ఇది కేవలం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడం కోసమేనని,ఇదంతా కూడా డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే అన్నారు. రాజ్యాంగ బద్ధంగా తెలంగానలో లంబాడీలను షెడ్యుల్ ట్రైబ్స్ గుర్తించి 3మే1978 తేదీని విడుదల చేసిన జీవో నెంబర్ 149 నీ గుర్తు చేసుకోవాలని అన్నారు. రాజ్యాంగంలోని 342 ఆర్టికల్ ప్రకారమే తెలంగాణ ప్రాంతా లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని వారు గుర్తు చేస్తూ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ సునావత్ జవహర్ లాల్ రాజు నాయక్ జర్నలిస్ట్ మురళి నాయక్ బోడ రాజేందర్ భూక్య మోహన్ నాయక్ బిల్డర్ రాజు నాయక్ అజ్మీర వెంకటేష్ వెంకన్న నాయక్ హనుమంతు నాయక్ శ్రీను నాయక్ బిక్షపతి రాజు పులి రమేష్ రామచందర్ నాయక్ ఈశ్వర్ నాయక్ హరిలాల్ నాయక్ కిషన్ నాయక్ శంకర్ శ్రీను నాయక్ ప్రమోద్ నాయక్ తిరుపతి రవి నాయక్ రవినాథ్ విక్రం సింగ్ బాలునాయక్ తేజా నాయక్ ఈశ్వర్ నాయక్ హరి సింగ్ ప్రతాప్ బాలాజీ సంతోష్ మొదలైన వారు గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ నుండి పెద్ద ఎత్తున బంజారా ముద్దుబిడ్డలు అందరూ పాల్గొని ర్యాలీని విజయాంతం చేయాలని పిలుపునిచ్చారు

# చిన్నారుల చెమటతో మెరిసిన కాంస్యం

## తెలంగాణ బాలికల ప్రతిభకు మరో గౌరవ ఘట్టం



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 8 (నివాస్ న్యూస్):మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన యోనెక్స్ సన్‌రైజ్ అండర్-13 రాష్ట్ర సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్లో తెలంగాణ చిన్నారులు తమ ప్రతిభను మరోసారి నిరూపించారు. సూర్యాపేటకు చెందిన అన్వి రెడ్డి గాడె, వికార్‌బాద్‌కు చెందిన త్రినిచిత భూషణ్ కొనసాని జంటగా గర్ల్స్ డబుల్స్ విభాగంలో పోటీ పడి, కాంస్య పతకాన్ని సాధించి రాష్ట్రానికి గర్వకారణమయ్యారు. చిన్న వయస్సులోనే క్రీడపై చూపిన కృషి, క్రమశిక్షణ, పట్టుదల వీరి విజయానికి పునాదిగా నిలిచాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి వెలిగిన ఈ బాలికలు కఠోర సాధన ఉంటే ఏ వేదికనైనా అధిరోహించవచ్చని నిరూపించారు. ఈ విజయం కేవలం ఒక పతకం మాత్రమే కాదు, ప్రతి చిన్నారికి క్రీడా రంగంలో అవకాశాల తలుపులు తెరవాలని, తల్లిదండ్రులు – సమాజం పిల్లల ప్రతిభను మరింతగా ప్రోత్సహించాలని గుర్తుచేసే సందర్భం కూడా.